
అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# సావిత్రి

-కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

పాలక వర్గానికీ, ప్రతిపక్షాలకు పొత్తు కుదిరినంత సంబరంగా సావిత్రికీ, పర్వతాల్రావ్‌కూ పెళ్ళయింది.

అత్తవారింటికి సాగనంపుతూ సావిత్రి తల్లి అంది..




"అమ్మా సావిత్రీ! అప్పులు చేసి నీకు అతి కష్టం మీద పెళ్ళి చేశాం. అల్లుడు గారు అవి కావాలంటూ, ఇవి కావాలంటూ నిన్ను రాచి రంపాన పెట్టచ్చు. పుట్టింటికి పంపచ్చు. నువ్వు బేరింగ్ లెటర్‌లా ఇక్కడకు తిరిగొచ్చినా నిన్ను ఆదుకునే స్థితిగతులు కావుమావి.

అలాని ఆత్మహత్య చేసుకోమని కాదు, ఆత్మహత్యలు మన ఇంటా వంటా లేవు, అన్నీ హత్యలే! ఆత్మహత్య మహాపాతకం, పసుపు కుంకుమలతో భర్త చేతుల్లో పోతే నీకు సద్గతులు దక్కుతాయి. పునిస్త్రీ చావు చస్తే స్వర్గ ద్వారాలు ఠపీమని తెరుచుకుంటాయి.

సీత, సుమతుల్లా భర్త సుఖం కోసం బాల్చీ తన్నేశారంటే పతివ్రతా శిరోమణుల లిస్టులోకి ఎక్కిపోతావు. ఒకవేళ నీ భర్త అతి కష్టంమీద బ్లాక్‌లో కిరసనాయిలు తెచ్చి నీ నెత్తిన గుమ్మరించినా ఇది హత్యకాదనీ, ఆత్మహత్యేనని ఓ కాగితం ముక్క రాసిపో.

మరో విషయం చెప్పటం మరిచాను, 'మళ్ళీ పెళ్ళిచేసుకుని లక్షలకు లక్షలు వచ్చే లక్కీఛాన్సు నాభర్తకు దక్కాలంటూ, ఇదే నా ఆఖరి కోరికం'టూ రాయటం మర్చిపోకు. నువ్వు పోయింతర్వాత నీభర్త జైల్లో ఊచలు లెక్కబెడుతూంటే నీకు దిన వారాలు ఎవరు పెడతారు? ఈ కర్మ కాండలు జరగందే నీకు పుణ్యలోకాలు ఎలా దక్కుతాయి!

"అలాంటప్పుడు నాకు ఈ పెళ్ళి చేయటందేనికి? విసుగ్గా అంది.

"మన సంస్కృతి నీకింకా వంటబట్టినట్టు లేదు. కన్యగా చస్తే స్వర్గసుఖాలుండవు. అందుకే బోల్డు కట్నంపోసి నీకు పెళ్ళిచేశాను."

"అంతేనంటావా అమ్మా!"

"ఇంత కన్నా ఏ తల్లి చెబుతుంది తల్లీ అమ్మాయిని అత్తారింటికి పంపే ముందు సారెతోపాటు కిర్సనాయిలు డబ్బా ఇవ్వటం మర్చిపోయాను రేషన్‌లో కొనుక్కో.

ఈ మధ్య పెట్రోలు కూడా వాడు తున్నారట పెట్రోల్ ఓపెన్ మార్కెట్ చేశారు... కానీ అదీ నల్ల బజారంత ఖరీదయింది. ఏంచేస్తాం తప్పుతుందా? వెళ్ళిరా అమ్మా! నీ కివే నా జోహార్లు" అంటూ అమ్మాయిని ఆనందంగా సాగనంపింది సావిత్రి తల్లి.

అయితే సావిత్రి సత్తెకాలం సావిత్రి కాదని వాళ్ళ అమ్మకే కాదు, పర్వతాల్రావ్‌కూ తెలీదు.

ఎలక్షన్ల టైంలో నియోజక వర్గంలా గది ముస్తాబైంది. మంత్రి పదవి వచ్చినంత సంబరంగా పర్వతాల్రావ్ లోనికి ప్రవేశించాడు.

సావిత్రి పెళ్ళి పీటల మీద కూర్చున్నప్పుడు ఆమె మెడలో పచ్చల హారం మెడలో మెరవటం పర్వతాలకు స్ఫురణకు వచ్చింది. మనస్సులో ఓ ఆలోచన రూపు దిద్దుకుంది.

"సావిత్రీ! ఫస్ట్ నైట్‌ని లాస్ట్ నైటంత నీరసంగా ఈ గది నాలుగు గోడల మధ్య వెళ్ళబుచ్చటం ఏంబాగో లేదు, తేనె చంద్రుణ్ణి చూట్టానికి మనం ఊటీ వెళ్దాం. ఆ ప్రకృతి బడిలో నీ ఒడిలో తలపెట్టుకుని తేనె చంద్రుని చల్లదనం ఆస్వాదిద్దాం" ఎలక్షన్ మేనిఫెస్టోలా ఉన్నాయి అతని మాటలు.

"చంద్రుణ్ణి చూట్టానికి ఊటీ ఎందుకండి? మన పెరట్లో ఉన్నాడుగా" అమాయకంగా అంది అంతా తెలిసి కూడా.

"అది కాదోయ్! తేనె చంద్రుడు అంటే హనీమూన్. అభివృద్ధి చెందని దేశంలా... గదిలో శోభనం జరుపుకోవటం ఏమిటి? ఊటీ వెళ్దాం."

"ఊటీ అంటే మాటలా? బోల్డు ఖర్చు అవ్వదూ! అందుకే ఈ అద్దె కొంపలోనే అచ్చటా ముచ్చటా తీర్చుకుందాం" అంది.

"డబ్బు దేముంది నీ పచ్చల హారం ఉందిగా, దాన్ని తాకట్టు పెట్టి ఎంజాయ్ చేద్దాం"

"అయ్యో! ఆ హారం నాది కాదండి. మా అమ్మకు వాళ్ళ పుట్టింటి వాళ్ళు పసుపు కుంకుమలతో పెట్టారు. పెళ్ళిపీటల మీద మెడబోసిగా ఉంటే బాగుండదని ఆనాడు అమ్మ నాకు పెట్టింది. ఆ తర్వాత తీసేసుకుంది."



అర్ధాంతరంగా మధ్యంతర ఎన్నికలు ప్రకటిస్తే బెంబేలు పడ్డట్టు ఏడుపు మొహం పెట్టాడు పర్వతాలు. అయినా తమాయించుకుని అన్నాడు..

"పోనీ వెళ్ళి పట్టుకురా, నాలుగు రోజులు పెట్టుకుని ఇచ్చేస్తామని చెప్పు"

"పట్టుకొచ్చి తాకట్టు పెడితే మళ్ళీ ఎలా విడిపిస్తామండీ?"

"అమాయకంగా మాట్లాడకు. మళ్ళీ ఇవ్వం. లోతైన లోయలోకి తొంగిచూస్తూంటే హారం బుడుంగున పడిపోయిందని చెబుదువుగాని. 'అక్కడికీ అల్లుడుగారు లోయలోకి దూకుతానన్నారు గానీ హారంతోపాటు నా తాళిబొట్టు కూడా పుటుక్కున తెగిపోతుందని నేనే వద్దన్నా'నని అమ్మకునచ్చచెప్పు".

"నేను చెప్పినా అమ్మ నమ్మద్దాండీ!"

"మనమంతా నాయకుల్ని నమ్మే ఓట్లు వేస్తున్నామా! అలానే మీ అమ్మా నమ్మేస్తుంది"

"అది కాదండి. ఆ హారం మా అమ్మ ఎవ్వరికీ ఇవ్వదు. బాగా అచ్చి వచ్చిందట. మన పెళ్ళప్పుడు డబ్బు తక్కువయితే మానాన్న అడిగినా ఇవ్వలేదు. గత్యంతరం లేక ఆయన నూటికి మూడు రూపాయలకు అప్పు తెచ్చాడు."

"అప్పువేరు, అమ్మాయి వేరు, డోంట్ వర్రీ! ప్రొసీడ్ అయిపో"

మొదటి రాత్రి గురించి సావిత్రి ఎన్నో కలలు కన్నది. అన్నీ ఎన్నికల నాటి వాగ్దానాలయ్యాయి. ఏమిటీ మనిషి ఇంత జడుడులా ప్రవర్తిస్తున్నాడు. పేరుకు తగ్గట్టు హృదయం కూడా పాషాణమేనా?

మహానగరంలో మర్డర్ చేయిస్తూ విదేశాల నుంచి నేరుగా హోంమినిస్టర్‌తో మాట్లాడే ఘనుడులా ఉన్నాడు. ఎంతో నయోధ్యగా ప్రారంభమవుతుందనుకున్న సంసారం 'అయోధ్య' అయింది. భార్యాభర్తలంటే రథచక్రాల్లాంటి వాళ్ళు. ఏ చక్రం సహకరించకపోయినా సిద్ధాంతాలు సరిపడని రెండు వేర్వేరు పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుచేస్తే కుప్పకూలినట్టు కాపురం కూలి పోతుంది. ఏదైనా మంచి ఉపాయం ఆలోచించాలి.

ఎమర్జెన్సీటైంలో దేశ ప్రజల్లా సావిత్రి సీరియస్‌గా ఉండేసరికి పర్వతాలు మెత్తపడ్డాడు. లాలనగా అన్నాడు.

"ఇందులో నా స్వార్థం ఎంత మాత్రం లేదు. మన మేలుకోరే చెబుతున్నాను. పెళ్ళయిన మొదటి

సంవత్సరమంటే ప్రజాస్వామ్యంలోకి ప్రభుత్వ సారా దుకాణమంత విలువైంది. ఈ సంవత్సరం మనం చక్కర్లు కొట్టే ఖుషీ చేసుకోవాలి. ఆ తర్వాత పిల్లా పీచుతో ఏ సుఖమూ ఉండదు. ఇప్పుడు తాకట్టు పెడితే ఎలా విడిపిస్తామనా నీ దిగులు, అందుకో ఉపాయం ఉంది."

"ఏమిటి?" నూతిలో గొంతుకులా అంది.

"నాకు పేకాట బాగా వచ్చు, ఎప్పుడూ రెయిజింగ్ హ్యాండ్. మనం ఊటీ నుంచి తిరిగి వచ్చింతర్వాత నాలుగు రోజులు సెలవు పెట్టి క్లబ్బుకు వెళ్ళాననుకో, తాకట్టు బాకీ రపీమని తీరిపోతుంది."

"సెలవు పెడితే మీ ఆఫీసరు యముడు ఊరుకోడు కదండీ!"

'అయితే ఒక పనిచేద్దాం. ఈ మధ్య వారానికి రెండు సెలవు దినాలు ప్రకటించారు. ఒక్క ఆదివారమే సెలవయితే క్లబ్బులకు లాస్ వస్తోందిట. అందుకని సెలవు పెట్టకుండా శని,ఆదివారాలు క్లబ్బుకు వెళ్తా.'

"కాలం ఖర్మం కలిసి రాక పేకాటలో డబ్బు పోతే?"

"శకుని పక్షిలా మాట్లాడకు. అంతగా పోతే మళ్ళీ వారం రేసులకు వెళ్తా. 'చదువు రాకపోతే గాడిదలు కాస్తావా?' అని మా నాన్న అంటూ ఉండేవాడు చదువు వచ్చింది కాబట్టి గాడిదలు కాయనక్కర్లేదు, గుర్రాలు కాస్తాను."

"గుర్రప్పందాలంటే మంచి బుర్ర ఉండాలటగా, మంచి ఆలోచన్లు రావాలట కదా!"

"అవును! గుర్రాల జాతకాలు చదవాలంటే మనిషి గుర్ర మెక్కాలి, అందుకే మందు సీసా మీద గుర్రం బొమ్మలుంటాయి. గుర్రప్పందెం ఆడే ముందుగుర్ర మెక్కుతాగా, నువ్వేమీ బెంగ పెట్టుకోకు."

"సరేలెండి, ఏ విషయమూ రేపు చెబుతాను." అంటూ ఆ రాత్రికి పాయింట్ దాటవేసింది.

దేశంలో అరాచకం పేట్రేగి పోయినపుడు రాష్ట్రపతి పాలన పెడతారా లేదాని బాధ్యత గల ప్రతి పౌరుడూ ఎలా సస్పెన్సులో పడతాడో అలానే పర్వతాలు్రావ్ పడ్డాడు.

మర్నాడు ఆఫీసుకు వెళ్ళాడే గానీ మనసంతా శ్రీమతి చెప్పబోయే కాయా పండా మీదే ఉంది. మెజార్టీ ఉందో లేదో సరిగ్గా చూసుకో కుండా బిల్లు ప్రవేశపెట్టి ఎప్పుడు సభ్యులు వస్తారాని ఎదురుచూసే మంత్రివర్యునిలా కాలం వెళ్ళదీస్తున్నాడు.

సాయంత్రం ఎప్పుడవుతుందాని ఎదురు చూస్తున్నాడు. కిలో బియ్యం రూపాయి తొంభై పైసలకు అందించినట్లు అర్ధ రూపాయి మల్లెపూలు కొని ఆరు గంటలకల్లా శ్రీమతి ముందు ప్రత్యక్షమయ్యాడు.

"ఏమిటి? ఏదో చెబుతానన్నావు, సస్పెన్సుతో చంపక త్వరగా తేల్చు" అన్నాడు పర్వతాలు.

"మా బావ మేము పెళ్ళికి ఇచ్చిన స్కూటరు సరిగ్గా పనిచేయటం లేదని మా అక్కయ్యను పుట్టింటికి తరిమితే మావాళ్ళు మళ్ళీ స్కూటరు కొనివ్వలేకపోయారు. అందుకు వాళ్ళాయన ఏమీ కష్టపెట్టుకోకుండా లీటరు కిర్సనాయిల్తో ఆమెకు అంత్యక్రియలు చేశాడు."

ప్రతి పక్షాలతో సర్దుబాటు చేసుకుంటే పరిపాలన సజావుగా సాగిపోతుందనుకుని మెజార్టీ లేకపోయినా గవర్నమెంట్ ఫామ్ చేసి, మరి కొన్నాళ్ళకు భంగపడ్డట్టు పర్వతాలు బిక్కమొహం పెట్టాడు.

"మీకు ఎంత కట్నం ఇచ్చారో అంత నాకూ



## టాబూ (బాడ్) లక్!

దాదాపు అయిదేళ్ళుగా సినీహీరోయిన్‌గా తనదైన కెరీర్ కోసం తంటాలు పడుతోంది టాబూ. ఇంతవరకూ కోరిక నెరవేరడం లేదు. చెప్పుకోదగిన సినిమాలు చేతిలో లేవనే చెప్పాలి. అందుకే కాబోలు అనవసరమయిన ఖర్చు దండగని సెక్రటరీని కూడా అపాయింట్ చేసుకోలేదు టాబూ. దర్శకుడు డేవిడ్‌ధవన్, నటుడు ఆదిత్య పంచోలీతో ప్రేమాయణాలున్నట్టు చేసుకున్న పబ్లిసిటీ వల్ల కూడా టాబూకి ఒరిగిందేమీ లేదు. గతంలో 'కూలీ నెం. 1' తెలుగు చిత్రంలో 'స్వాతి' పేరుతో నటించిన టాబూ తిరిగి తెలుగు చిత్ర పరిశ్రమ వైపు దృష్టి మళ్ళిస్తుందేమో చూడాలి!

-మౌర్య

## పరిచయం



పూర్తిపేరు : కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు

జన్మస్థలం : గుడివాడ, కృష్ణాజిల్లా

వృత్తి : లెక్చరర్, ఆంధ్రా లయోలా కళాశాల, విజయవాడ - 520 008.

ప్రేరణ : ఆదిశక్తి నా శ్రీమతి రాజ్యలక్ష్మి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల్లా మా చిన్నారులు శ్రీధర్, శ్రీనివాస్, శ్రీకాంత్.

వివిధ వార, మాస పత్రికల్లో శతాధిక కథలు, ఒకటి రెండు సీరియల్స్, రేడియో ప్రసంగాలు, ఇతరత్రా ఎన్నో సాహితీ ప్రక్రియలపై సాము.

మాఫియా రచయితలకూ, మత్తు సాహిత్యానికీ పాఠకులు అలవాటు పడ్డారు కాబట్టి అలాంటి సరుకే అందిస్తున్నామని ఆత్మవంచన చేసుకోక మనసు పొరలు విప్పే రచనలు అందిస్తోన్న 'అమృత్‌కిరణ్'కి నా అభినందనలు. రచనతోనే కాక రచయిత తోనూ పాఠకులకు అనుబంధం ఏర్పరుస్తున్నందుకు కృతజ్ఞుణ్ణి.

-కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు
బి-5, ఆదిత్యా అపార్ట్‌మెంట్స్
గురునానక్ నగర్,
విజయవాడ-520 008.

రావాలంటూ మా మరిది అప్పుడే మాచెల్లాయిని పుట్టింటికి పంపాడు. అయినా మా అమ్మా వాళ్ళు ఏమీ చేయలేక ఆమె కన్నీళ్ళు తాగుతూ కూర్చున్నారు.'

"ఇదంతా ఎందుకు చెబుతున్నావు?" అసహనంగా అడిగాడు.

"మై డియర్ పర్వతం! పూర్తిగా వినండి. భర్త ఎంచక్కా డబ్బాడు కిర్సనాయిలు ముద్దుముద్దుగా భార్యముందు ఉంచటం, ఆమె ఆనందంగా తనమీద గుమ్మరించుకోవటం, భర్త చేతికి అగ్గిపుల్ల అందివ్వటం, ఆయన చిరునవ్వు నవ్వుతూ ఓ పుల్ల గీయటం, ఆమె ఆనందంగా మంటల్లో భర్తపేరు స్మరిస్తూ గాలిలో తేలిపోవటం రోజూ పేపర్లో చదువుతున్నాను.

అన్నట్టు ఆమె ఓ ఉత్తరం ఖూడా రాసి పెడుతుంది. ఈ పవిత్ర యజ్ఞం పూర్ణాహుతి సమయాన భార్య తన భర్తకిచ్చే చిరుకానుక. పండక్కి అరిసెలు చేయాలని కిర్సనాయిలు తెచ్చినట్టూ, స్టౌవ్ వెలిగిస్తే అది పేలినట్టూ, 80శాతం వళ్ళు కాలిన అపస్మారక స్థితిలో ఉండి కూడా ఎంతో నిబ్బరంగా ఈ ఉత్తరం రాస్తున్నట్టు అందులో సవిస్తారంగా ఉంటుంది.

అన్నట్టు గ్యాస్ డబ్బలో గ్యాస ఉంటే ముందుగానే ఖాళీచేస్తుంది కూడా. గ్యాస్ స్టౌవ్ ఉండగా కిర్సనాయిల స్టౌవ్ ఎందుకు వెలిగించారా అనే అనుమానం రాకుండా.

"ఎందుకిదంతా...

" ఆగండి, మీ సంగతులన్నీ నాకు తెలుసు. మీరు పేకాడతారు, తాగుతారు, రేసులకు వెడతారు, అందుకు మీకు డబ్బు కావాలి."

"నో, నో, ఊరికినే అన్నాను."

" కాదు అన్నీ యదార్థమే. మీ మాటల్లో నే మీరు పట్టుబడ్డారు. అంతేకాదు, మీరు పెళ్ళికి ముందే చిన్నిల్లు సెటప్ చేసుకున్నారు. నన్ను కట్నం కోసం పెళ్ళి చేసుకున్నారు."

కర్ఫ్యూ పెట్టినంత కంగారు పడ్డాడు.

"ఎవరు చెప్పారు?" అడిగాడు.

"ఈరోజు సరోజ మనింటికి వచ్చింది."

"అబ్బే ఆమెతో నాకు ఎలాంటి సంబంధం లేదు. 'ఏమీ తోచటం లేదు, రాజకీయ పాఠాలు చెప్పండి' అంటే కాలక్షేపానికి మొదలుపెట్టాను. ఆమె రేపు ఏ రాజకీయ నాయకురాలో అయితే మన ట్రాన్స్‌ఫర్‌కు ఉపయోగపడుతుంది కదాని, ఇదంతా మన మంచికే."

"మీరు ఏం చేసినా భార్యమేలు కోరే చేస్తారని నిన్న రాత్రే అర్థమయింది. కాపురానికి వచ్చిన మొదటి రాత్రే నగల సాకుతో పుట్టింటికి పంపాలనుకున్నారంటే మీరెంతటి వారో అర్థం కాకపోలేదు."

"అయితే ఏమంటావ్?"

"ఏమీ లేదు, ఒక్క క్షణం ఉండండి" అంటూ సావిత్రి లోపలకు వెళ్ళింది. మరుక్షణంలో ముస్తాబై వచ్చి.

"ఈ డ్రస్‌లో నేను ఎలా ఉన్నానండి?" ముసిముసి నవ్వులు ఒలకపోస్తూ ముద్దు ముద్దుగా అడిగింది.

పోలీసు యూనిఫారంలో ఉన్న సావిత్రిని చూసి కలియుగ యమకింకరిణిని చూసి నట్టుఅదిరిపడ్డాడు.

"కంగారు పడకండి. ఈరోజే పోలీసు ఉద్యోగంలో జాయిన్ అయ్యాను. ఇక్కడకు వచ్చే ముందే ఆర్డర్స్ వచ్చాయి. ఎలాగూ ఇక్కడే కదా జాయిన్ అయ్యేది అని మీకు ముందుగా చెప్పలేదు. పైగా ఈ పోలీసు ఉద్యోగంలో చేరాలా వద్దాని నేను నిర్ణయం తీసుకోలేకపోయాను. కానీ నిన్న రాత్రి మీ మాటలు, ఈ రోజు సరోజ రావటం, పుట్టింటికి వెళ్తే మావాళ్ళ స్థితిగతులు నన్ను ఉద్యోగంలో చేరమనే ప్రేరేపించాయి. ఏదో చన్నీళ్ళకు వేన్నీళ్ళు తోడవుతాయి కదాని చేరాను."

ఆమె 'చన్నీళ్ళకు వేన్నీళ్ళు' అని అంటున్నా పర్వతాౖలావ్‌కు మాత్రం సావిత్రి వేడి జలపాతంలా భుగభుగమంటున్నట్టుంది.


"అడుక్కు తినటానికి కూడా ఓ డిగ్నిటీ ఉండాలి. మీరు పెళ్ళాన్ని పోషించలేకపోతే మీ లోపం గుండె ధైర్యంతో మనసారా ఒప్పుకోండి. ఆమె కూడా ఉద్యోగం చేసి మీకు సహకరిస్తుంది. అంతే కానీ ఆమెను దోచుకోవాలని ప్రయత్నించకండి.

మరొక్క మాట! మీరు సరోజ అంటూ 'రోజా చెట్టు' చుట్టూ తిరిగితే ముళ్ళు గుచ్చుకుంటాయి. మీ అలవాట్లు మానుకోకపోతే నేను పోలీసు స్టేషన్లో క్లాస్ తీసుకోవాల్సి వస్తుంది. మా లాకప్‌ల సంగతి తెలియకపోతే చరిత్ర తిరగేయండి. మన బ్రతుకు 'ఈనాడు' ఎఫ్.ఐ.ఆర్.కాలంలో ఎక్కకుండా ఉండేందుకే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. ఎలా ఉంది?"

"భేషుగ్గా ఉంది" అంటూ ఆనంద భాష్పాలు కార్చాడు పర్వతాౖలావ్.

పాలకవర్గం ప్రతిపక్షం మాటిమాటికీ పోట్లాడుకుంటే ప్రజాస్వామ్యం కుక్కలు చింపిన విస్తరవుతుందని అర్థం చేసుకున్నాడు.






వి.క్రిష్ణ కిషోర్, జామిందార్ వీధి, నర్సాపూర్-534 275, తూర్పు గోదావరి - జిల్లా.